A1TV NEWS

APTEL 2023/16425

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 104 శుక్రవారం అక్టోబర్ 27 - 2023 పేజీలు 4. వేల :4 /

# రాయలసీమలో "సామాజిక సాధికార యాత్ర" ప్రారంభం.

-బస్సు యాత్రకు అపూర్వ స్వాగతం పలికిన ప్రజలు.

-సామాజిక సాధికార యాత్రలో విశేషంగా పాల్గొన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు.

ఆంధ్ర ప్రగతి సింగనమల అక్టోబర్ 26:
"టీడీపీ పాలనలో సామాజిక సాధికారత నిర్లక్ష్యానికి గురైంది. చంద్రబాబు బీసీలను ఓటు బ్యాంకులా చూశారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ లను మంత్రులు, ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు, ఎంపీలు గా చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దే. ఏపీలో ముస్లిం మైనార్టీకి ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వడం ఓ చరిత్ర. మాకు ప్రజలతోనే పొత్తు అని డిప్యూటీ సీఎం అంజాద్ బాషా పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ ప్రతిష్టాత్మక సామాజిక సాధికార యాత్ర ఘన ప్రారంభోత్సవంలో రాయలసీమలోని అనంతపురం జిల్లా సింగనమలలో గురువారం నాడు బస్సు యాత్ర జరిగింది. సింగనమల నియోజవర్గంలో మొదలైన రోటరీపురం వద్ద ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. సింగనమల నుంచి బుక్కరాయ సముద్రం వరకు బస్సు యాత్రతో పాటు కారు, బైక్ ర్యాలీ జరిగింది. బహిరంగ సభకు ముందు అంబేద్కర్, వైఎస్సార్ విగ్రహాలకు నేతలు నివాళులు అర్పించారు. సింగనమల నియోజకవర్గలో ప్రారంభమైన బస్సు యాత్ర పట్టణం మీదుగా కొనసాగి బుక్కరాయసముద్రంలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉష శ్రీ చరణ్ తో పాటు ఎంపీలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యేలు అనంత వెంకట్రామి రెడ్డి, వై. వెంకట్రామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, విశేశ్వర రెడ్డి, ఎమ్మెల్సీలు మంగమ్మ, శివరామిరెడ్డి, వైఎస్సార్ సీపీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నాయకులు పాల్గొనగా ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అంజాద్ భాషా మాట్లాడుతూ సీఎం జగన్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు చేస్తున్న మంచి ప్రతిపక్షానికి కనిపించడం లేదని విమర్శించారు. గత ప్రభుత్వంలో వెనకబడిన కులాలుగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాలు వైఎస్సార్ సీపీ పాలనలో వెన్నెముక కులాలుగా మారాయన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం, మహిళా సాధికారత జగన్ వల్లే సాధ్యం అయ్యిందన్నారు. టీడీపీ హామీలు నమ్మొద్దు. జగన్ మళ్లీ సీఎం అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని మంత్రి పిలుపునిచ్చారు. స్త్రీ, శిశుసంక్షేమ శాఖ మంత్రి ఉష శ్రీచరణ్ మాట్లాడుతూ ఏపీలో సంక్షేమ సుపరిపాలన, బడుగు బలహీన వర్గాలకు పాలన, సంక్షేమంలో సామాజిక న్యాయం సీఎం జగన్ వల్లే సాధ్యమయ్యిందన్నారు. "సామాజిక సాధికార యాత్ర అన్ని నియోజకవర్గాల్లో కొనసాగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో పెత్తం దారులకు ఎదుర్కొనేందకు జరిగే యుద్ధంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు అండగా నిలవాలన్నారు.





# చంద్రబాబుకు ఆపరేషన్..

## హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్.

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 26: తెలుగుదేశం అధినేత చంద్రబాబు హైకోర్టులో హౌస్ మొషన్ పిటీషన్ దాఖలు చేసారు. బెయిల్ పిటీషన్ అత్యవసరంగా విచారాణ జరపాలని కోరారు. మూడు నెలల క్రితమే చంద్రబాబు ఎడమ కంటికి కాటరాక్ట్ ఆపరేషన్ జరిగిందని పిటీషన్ లో పేర్కొన్నారు.ఇప్పుడు కుడి కంటికి ఆపరేషన్ జరపాల్సి ఉందని వివరించారు. దీని పైన న్యాయస్థానం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. అయితే, వెకేషన్ బెంచ్ లో బెయిల్ పిటీషన్ రేపు విచారణకు లిస్టు అయింది.

మిగతాది 3లో...

# చంద్రబాబు అరెస్టును టిడిపి వాడుకోలేకపోయిందా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 26: ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ వ్యవహారం ఇప్పుడు ఎవరికి ప్లస్ ఎవరికి మైనస్ అనే దానిపై పెద్ద ఎత్తున చర్చలు జరుగుతున్నాయి. ఇది అనుకూలంగా ఉందని తెలుగుదేశం నేతలు భావిస్తున్నారు.మరి వాస్తవ పరిస్థితి ఎలా ఉంది అనే దానిపై మాత్రం స్పష్టత రావడం లేదు. దీనికి సంబంధించి పొరుగున ఉన్న తెలంగాణాలో కూడా భారీగా నిరసనలు జరిగాయి. ఇది అక్కడ కూడా జరగబోయే ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశం ఉందని టీడీపీ నేతలు అంచనాలు వేస్తున్నారు.తెలంగాణా సంగతి పక్కన పెడితే ఇది ఆంధ్రప్రదేశ్ లోనే పెద్దగా ప్రభావం చూపేలా కనపడటం లేదనే మాట వినపడుతోంది. ముందు ప్రజల్లో చర్చ జరిగినా దీన్ని చర్చల్లో ఉంచే విధంగా టీడీపీ వ్యవహరించలేకపోయింది. నిరసన కార్యక్రమాలను కూడా పెద్దగా నిర్వహించలేదు. స్వచ్ఛందంగా కార్యకర్తలు బయటకు వచ్చినా దాన్ని నాయకులు వాడుకోలేదు. దీనితో లోకేష్ నిర్వహించిన యువగళం పాదయాత్ర ప్రభావం కనపడటం లేదు. అసలు ఆ పాదయాత్ర జరుగుతుందా లేదా అనే దానిపై కూడా పెద్దగా సమాచారం రావడం లేదు.

అక్టోబర్ లో మొదలుపెట్టే అవకాశం ఉందనే ప్రచారం జరిగినా సరే అది ముందుకు వెళ్ళలేదు. ఇప్పుడు చంద్రబాబు నిర్వహించిన బస్ యాత్రలో లోకేష్ పాల్గొంటారు అని కొందరు అంటున్నారు. ఇక భువనేశ్వరి కూడా యాత్ర చేసే అవకాశం ఉందనే మాట కూడా వినపడుతోంది. దీనితో ఇది ఏ మలుపు తిరుగుతుంది ఏంటీ అనే దానిపై ఆసక్తి పెరుగుతోంది. చంద్రబాబు తాజాగా రాసిన లేఖను ప్రజల్లోకి కూడా టీడీపీ నేతలు తీసుకువెళ్ళలేదు. అటు అధికార పార్టీ ఇప్పటికే ఎన్నికలకు వ్యూహాలు సిద్ధం చేసుకుంది.

# ఈ నాలుగున్నరేళ్లలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమైనా వచ్చిందా..?

-చంద్రబాబు రాసిన లేఖపై కాదు..అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి.

-నిరాహార దీక్షలపై హత్యాయత్నం కేసులు కాదు...ఎండుతున్న పోలాలకు నీళ్లివ్వండి.

- తిరుపతిలో 'నిజం గెలవాలి' సభలో నారా భువనేశ్వరి.

ఆంధ్ర ప్రగతి తిరుపతి అక్టోబర్ 26:
నాలుగున్నరేళ్లలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమైనా వచ్చిందా..మన బిడ్డలకు ఒక్క ఉద్యోగమైనా అని నారా భువనేశ్వరి ప్రశ్నించారు. వేధించడం, ఇబ్బందులు పెట్టడం గొప్ప అనుకుంటున్నారని మండిపడ్డారు. నిరాహార దీక్షలు చేసిన వారిపై హత్యాయత్నం కేసులు కాదు...ఎండుతున్న పోలాలకు నీళ్లివ్వండిని సూచించారు. ప్రభుత్వ దృష్టి చంద్రబాబు రాసిన లేఖపై కాదని, అభివృద్ధిపై పెట్టాలన్నారు. 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా రెండో రోజు తిరుపతిలోని అంకుర ఆసుపత్రి పక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో గురువారం భువనేశ్వరి ప్రసంగించారు. "మా ఇంట్లో ఎప్పుడు శుభకార్యం జరిగినా మా మనసులోకి వచ్చేది వెంకటేశ్వరస్వామి. ఎప్పుడు వెళ్లినా కుటుంబ సమేతంగా



వెళ్లేదాన్ని..కానీ మొన్న ఒక్కదాన్నే వెళ్లాను. చంద్రబాబు అరెస్టుతో నలుగురం నాలుగు దిక్కులయ్యాం. చంద్రబాబును నిర్బంధించి 48 రోజులు అయింది.

మిగతాది 3లో...

# చిక్‌బళ్లాపూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం....

## -12 మంది మృతి

చిక్‌బళ్లాపూర్,అక్టోబర్26 :
కర్ణాటకలోని చిక్‌బళ్లాపూర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గురువారం ఉదయం చిక్‌బళ్లాపూర్ సమీపంలో వేగంగా దూసుకొచ్చిన కారు అదుపుతప్పి ఆగిఉన్న ట్రక్కును ఢీకొట్టింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న 12 మంది మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతులను ఆంధ్రప్రదేశ్‌లోని సత్యసాయి జిల్లా గోరంట్ల మండలానికి చెందినవారిగా గుర్తించారు. గోరంట్ల నుంచి కర్ణాటకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# ఆ ఒక్క హామీ ప్రకటిస్తే 2024లో సీఎం జగన్‌కు తిరుగులేదా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 26: ఏపీ సీఎం వైఎస్ జగన్ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో ఏపీ ప్రజలకు మరింత మేలు చేసే దిశగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. విశాఖకు ఇప్పటికే పెద్దఎత్తున పెట్టుబడులు వస్తుండగా డిసెంబర్ నెల నుంచి సీఎం జగన్ విశాఖ నుంచి పాలన సాగించనున్నారు.ఏపీ రాజధాని ఏదనే విమర్శలు చేసిన వాళ్లకు విశాఖనే ఏపీ రాజధాని అని జగన్ ధీటుగా బదులివ్వనున్నారని కామెంట్లు వ్యక్తమవుతున్నాయి.

అయితే 2024 ఎన్నికల్లో విజయం సాధించడానికి జగన్ మరో సంచలన హామీ దిశగా అడుగులు వేస్తున్నారని పొలిటికల్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. భూములు లేని పేద రైతులకు మేలు చేసేలా అర ఎకరం నుంచి రెండెకరాల వరకు భూములు పంచేలా జగన్ అడుగులు పడుతున్నాయని తెలుస్తోంది. అధికారికంగా ఈ హామీ అమలు దిశగా ఏ మాత్రం అడుగులు పడినా 2024లో సీఎం జగన్ కు తిరుగులేదని వైసీపీ నేతలు ఫీలవుతున్నారు.ప్రస్తుతం ఎకరం పొలం విలువ ఏపీలో 10 లక్షల రూపాయల నుంచి 40 లక్షల రూపాయల వరకు పలుకుతోంది. వ్యవసాయం చేయాలనే ఆశ ఉన్నా భూమి లేకపోవడం, భూమిని కొనుగోలు చేసేంత డబ్బులు లేకపోవడంతో చాలామంది వ్యవసాయానికి దూరంగా ఉంటున్నారు. జగన్ సర్కార్ ఈ నిర్ణయం అమలు దిశగా ప్రణాళికలను సిద్ధం చేసినట్టు పొలిటికల్ వర్గాల టాక్.

ఇలాంటి సంచలన హామీని ప్రకటించి అమలు చేసే సత్తా ఇతర పార్టీలకు సైతం లేదు. అవినీతి లేకుండా వైసీపీ పాలన సాగిస్తోంది కాబట్టే జగన్ నవరత్నాలలో భాగంగా ప్రకటించిన హామీలను సైతం సులువుగా అమలు చేయగలిగారు. కంపెనీలు తీసుకొనిరావడం మాత్రమే అభివృద్ధి కాదని రాష్ట్రంలోని ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందడమే నిజమైన అభివృద్ధి అని భావిస్తున్న జగన్ కీలక నిర్ణయాలు తీసుకుంటూ ముందడుగులు వేస్తున్నారు.



# విద్యాసంస్థల చుట్టూ ప్రహరీ గోడను నిర్మించాలి.



ఆంధ్ర ప్రగతి పాణ్యం అక్టోబర్ 26:
పాణ్యం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పడినవి. అన్ని ఒకే చోట ఉండడం వలన విద్యార్థుల అవస్థలు పడుతున్నారు. ఈ యొక్క స్కూలుకు కాంపౌండ్ వాల్ లేక దాదాపుగా 50 సంవత్సరాల నుండి చుట్టూ కాంపౌండ్ వాల్ లేక విద్యార్థులకు రక్షణ లేక తల్లిదండ్రులు వాపోతున్నారు. అని ఎస్ఎఫ్ఐ నంద్యాల జిల్లా సహాయ కార్యదర్శి బత్తిన ప్రతాప్ వనము వెంకటాద్రి మాట్లాడుతూ స్కూల్లోకి ఎవరు పడితే వాళ్ళు రావడం ,రాత్రి సమయాలలో అసాంఘిక కార్యక్రమాలు అక్కడే జరుగుతా ఉన్న అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసిన ఏ అధికారి కూడా స్పందించడం లేదు, చుట్టూ కాంపౌండ్ వాల్ లేనందువలన స్కూల్ ఆవరణము చుట్టూ షాపులు కేటాయించుకొని విద్యార్థులకు భద్రత లేకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నారు విద్యార్థులు చెడిపోతూ, షాపులు అక్కడే ఉండడం వలన , విద్యార్థులు బీడీలు, మందు, గుట్కాలుకు అలవాటు పడుతూ విద్యార్థులు చెడిపోతున్నారని గత ఆరు సంవత్సరాల నుండి ఎంఈఓ ఎంపీడీవో ఎమ్మార్వో ఎమ్మెల్యే కి తెలియచేసి ఎవ్వరిని షాప్ లు అన్ని తీసివేపిస్తాము అని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు తీయలేదు ఇంకా స్కూల్ ముందరికి షాపులు వేసుకుంటూనే ముందుకు వస్తున్నారు అని, ఈరోజు 300 మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ఎస్సై అశోక్ కి, ఎమ్మార్వో శ్రీనివాసులు కి, పంచాయితే అధికారులకు వెంటనే షాపులు తొలగించాలని వినతి పత్రం అందజేశాము. అధికారులు నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తే జిల్లా కలెక్టర్ ఆఫీస్ ని ముట్టడిస్తామని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలియజేశాము. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు రాజు రవి శ్రావణి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఈఏ ఎస్ పరీక్షల నిర్వహణను పకడ్బందీగా చేపట్టండి.

**-జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 26:
అన్ని యాజమాన్య పాఠశాలల్లో 3వ తరగతి, 6వ తరగతి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలపై తగు రీతిలో అవగాహన కల్పించి సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని ఎస్ పి జి, సెయింట్ జోసెఫ్ పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థుల %ఎఘం% ఎగ్జామ్స్ ప్రిపరేషన్ పై కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ఎస్ ఈ ఏ ఎస్ సర్వే కింద ఎంపికైన పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పిల్లలను తగురీతిలో సన్నద్ధం చేయాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ప్రాక్టీస్ పేపర్స్ ను ఈవారం రోజులు విద్యార్థులతో తప్పనిసరిగా ప్రాక్టీస్ చేయించాలని సూచించారు. మండల స్థాయిలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి ఎస్ ఈ ఏఎస్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈసర్వేను ఎంపికైన ప్రతి పాఠశాల ప్రతిష్మాత్మకంగా తీసుకుని పిల్లలను తగు రీతిలో సన్నద్ధం చేయాలని ఆదేశించారు. మండలాల్లో ఎమ్మార్వో, ఎంపీడీవోలు నియోజకవర్గస్థాయిలో స్పెషల్ ఆఫీసర్లు కూడా పాఠశాలలను సందర్శించి విద్యార్థుల ప్రాక్టీస్ పై పరిశీలిస్తారని కలెక్టర్ తెలిపారు. మండల విద్యాధికారులు తమ మండలంలోని ప్రతి పాఠశాలను సందర్శించి, విద్యార్థుల ప్రాక్టీస్ పై జిల్లా విద్యాశాఖాధికారికి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ప్రధానోపాధ్యాయులు తమ విద్యార్థులను ప్రతిరోజు పరీక్షా పద్ధతి లో కూర్చోబెట్టి పిల్లలకు ప్రాక్టీస్ పేపర్



ఇచ్చి, టీచర్ గైడ్ గా ఉంటూ, వారితో స్వయంగా ప్రాక్టీస్ చేయించాలన్నారు. ప్రతి రోజూ ప్రాక్టీస్ ఫొటోస్ అధికారిక వాట్సప్ గ్రూప్ లో షేర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించినా, అలసత్వం వహించినా, తగిన క్రమశిక్షణాచర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

# మిడుతూరుమండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి.



ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు అక్టోబర్ 26:
అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ బృందం మిడుతూరు మండలంలోని ఎండిన పంట పొలాలను గురువారం పరిశీలించడం జరిగింది. ఈ బృందంలో అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వై నరసింహులు. ఏఐకేఎంఎస్ జిల్లా కోశాధికారి ఎం గోపాల్ .జిల్లా కమిటీ సభ్యులు జి ప్రేమ రాజు .రమణయ్య శెట్టి .మరియు మండల నాయకులు బి ఎల్ల నాయుడు .ఆరు పుల్లన్న పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏఐకే ఎం ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై నరసింహులు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులు వేసిన ప్రధాన పంటలైన మొక్కజొన్న పత్తి మిర్చి కంది సోయాబీన్స్ మరియు రబీ సీజన్లో లో వేసిన సెనగ పొగాకు జొన్న తదితర పంటలకు వర్షాలు లేని కారణంగా పూర్తిగా ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయి అప్పుల్లో కురుకుపోయారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాప్రతినిధులు స్పందించి మిడుతూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి పంట నష్టపోయిన రైతులందరికీ పంట నష్టపరిహారం ఇవ్వాలని బ్యాంకుల్లో తీసుకున్న పంట రుణాలను మాఫీ చేయాలని ముందస్తుగా గ్రామాలలో త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కూలీల వలసలు బారిన పడకుండా అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద 200 రోజులు పనులు కల్పించాలని రోజు కూలి 600 రూపాయలు చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .మిడుతూరు మండలం లో ఎక్కువ శాతం మెట్ట భూమి వర్షాభావంతో పంటలు పండే ఈ ప్రాంతం రైతాంగాన్ని ఆదుకోవడం కోసం ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించాలని. హంద్రీనీవా కాలువ నుండి జలకనూరు చెరువుకు మండలంలోని అన్ని చెరువులకు నీరు నింపాలని అఖిలభారత రైతు కూలి సంఘం నాయకత్వంలో అనేక రూపాల్లో ఆందోళన చేస్తున్న నేటికీ పాలకవర్గాలు పట్టించుకోలేదు పైగా అలగనూరు రిజర్వాయర్ మరమ్మతు చేపట్టాలని దాదాపు మూడు సంవత్సరాల నుండి మొదలుపెట్టి నా నిధులు లేని కారణంగా నత్తనడకగా పనులు నడుస్తున్నాయి. నేటికీ పూర్తికానందువలన రిజర్వాయర్ లో నీళ్లు లేని కారణంగా కనుచూపుమేరకు ఎడారిగా మారింది రిజర్వాయర్ కింద ఉన్న భూములు నీళ్ల లేక బీడు భూములుగా ఉన్నాయి. ముఖ్యంగా రిజర్వాయర్లో నీళ్ల లేనందున చుట్టుపక్కల గ్రామాలలో భూగర్భ జలాలు అడుగంటుకుపోయి మంచినీటి ఎద్దడి ఏర్పడింది కావున యుద్ధ ప్రాతిపదికంగా చర్యలు తీసుకొని రిజర్వాయర్ పనులు వెంటనే పూర్తి చేయాలి అదేవిధంగా కరువు మండల గా ప్రకటించి రైతాంగాన్ని వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు .ఈ కార్యక్రమంలో రైతులు స్వామన్న తిరుపతయ్య కిట్టయ్య వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# జగనన్న లేఔట్లలో ఇళ్ల నిర్మాణాలను సీరియస్‌గా తీసుకోండి.

**-నిర్దేశించిన లక్ష్యం నవంబర్ 30 తేదీ నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావాలి.**

**-హౌసింగ్ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 26:
నిరుపేదలందరికీ ఇళ్లు పథకం కింద జగనన్న లేఔట్లలో మంజూరై ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం నవంబర్ 30 తేదీ నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ హౌసింగ్ ఇంజనీర్లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని విసి హాలులో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పెండింగులో ఉన్న ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో మంజూరై ప్రభుత్వం నిర్దేశించిన 23,995 ఇళ్ల నిర్మాణాల పూర్తి లక్ష్యానికి గాను నంబర్ 30వ తేదీ నాటికి 13,903 ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంజనీరింగ్ అధికారి రోజుకు 421 గృహాలు చొప్పున వివిధ నిర్మాణ దశల్లో పెండింగులో ఉన్న ఇళ్ల నిర్మాణాలను సీరియస్ గా తీసుకొని వేగవంతం చేయాలన్నారు. లక్ష్యం మేరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయని ఇంజనీరింగ్ అధికారులపై చర్యలు తప్ప ఉన్నారు. పూర్తయిన గృహాలకు సోక్ పీట్ ల నిర్మాణాలు కూడా వెంటనే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జగనన్న లేఔట్ లో వెల్కమ్ ఆర్చిల నిర్మాణాలు ఎందుకు చేపట్టడం లేదని డీఈలను కలెక్టర్ ప్రశ్నించారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున వెల్ కమ్ ఆర్చీలను ప్రారంభించి వెంటనే పనులు మొదలు పెట్టాలన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటసుబ్బయ్య అన్ని మండలాల హౌసింగ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.






# దస్తగిరి స్వామిని దర్శించుకున్న టిడిపి యువ నాయకులు భూమా విఖ్యాత్ రెడ్డి, భార్గవ రామ్.

ఆంధ్ర ప్రగతి రుద్రవరం అక్టోబర్ 26:
రుద్రవరం మండలం ,చిత్రేనిపల్లె గ్రామం దస్తగిరి స్వామి జాతరకు విచ్చేసిన టిడిపి యువ నాయకులు భూమా విఖ్యాత్ రెడ్డి, భార్గవ్ రామ్ నాయుడు అనంతరం చిత్రేనిపల్లె గ్రామంలోని జనసేన, టిడిపి నాయకుల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను కలిశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కోరే సంజీవరాయుడు, మైలేరి మల్లయ్య, ముద్దం ప్రసాద్, పగడాల సుబ్బారావు, నగిరి బాల నరసింహ ,దూదేకుల ఇమాములు, దూదేకుల పీరయ్య, దొడ్డి నరసయ్య, గోపు సంజీవ రాయుడు, రామలింగం, గోపు సుబ్బారావు, మైలేరి గుర్రప్ప, మైలేరి కృష్ణ, జాండ్లవరం నాగార్జున, గువ్వల వెంకట నరసయ్య, పోలా గురుమూర్తి, ముత్తలూరు రామసుబ్బారెడ్డి , రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, చక్కెర రామస్వామి, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఆరోగ్యసహాయ నిధి...

# పేదల పాలిట వరం.



ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు అక్టోబర్ 26:
నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ కార్యాలయం నందు, నియోజకవర్గంలోని పగిడ్యాల మండలం, నెహ్రూనగర్ గ్రామానికి చెందిన శ్రీమతి కట్టుబడి. లక్ష్మీదేవి %ఔ/శీ% కట్టుబడి. బాబు వైద్య ఖర్చుల ఆర్థిక సహాయం నిమిత్తం వచ్చిన చెక్కును లబ్దిదారునికి అందజేసిన మన నందికొట్కూరు శాసనసభ్యులు తొగురు ఆర్థర్. ఈ కార్యక్రమంలో నెహ్రూ నగర్ గ్రామ వైసిపి నాయకులు శ్రీనాథ రెడ్డి, నందికొట్కూరు మండల నాయకులు ఉండవల్లి ధర్మారెడ్డి, జిల్లా యస్.సి విభాగం అధ్యక్షులు శ్రీ సగినేల వెంకటరమణ, పాలమర్రి దామెరాకుల జీవన్ సుందర్ రాజు, విశ్రాంత పోలీసు అధికారి శ్రీ పెరుమాల జాన్, మారుతి నగర్ అయ్యన్న, మల్యాల శంకరయ్య, టి. వెంకటస్వామి, తదితరులు పాల్గొనడం జరిగింది.


# 27న దొర్నిపాడు పాడు గ్రామ సచివాలయంలో జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం.

**-జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 26:
వారంలో ప్రతి బుధవారం, శుక్రవారం మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమంలో భాగంగా ఈనెల 27వ తేదీ దొర్నిపాడు మండల కేంద్రం గ్రామ సచివాలయ ఆవరణలో (ఎంపిడిఓ ఆఫీస్ దగ్గర) మండల స్థాయి జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27వ తేదీ దొర్నిపాడు మండల కేంద్రం గ్రామ సచివాలయ ఆవరణలో ఉదయం 10 గంటలకు మండల స్థాయి జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తామన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లాకలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## "స్వర్గధామం కు విరాళం ఇచ్చిన మార్కెట్ ప్రసాద్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 26:
నంద్యాల పట్టణానికి చెందిన మార్కెట్ ప్రసాద్ గత కొన్నేళ్లుగా పలు దేవాలయాలకు కూరగాయలు వితరణ చేస్తున్నారు. నంద్యాల పట్టణ శివారులోని భీమవరం రోడ్డుకు వెళ్లే దారిలో నవనిర్మాణ సమితి ఆధ్వర్యంలో మదుమణి నర్సింగ్ హోమ్ వారు నిర్వహిస్తున్న స్వర్గధామ%శీ% పట్టణంలోని మార్కెట్లో కూరగాయల వ్యాపారం చేస్తున్న మార్కెట్ ప్రసాద్ 30.వేల రూపాయలు గురువారం నాడు డాక్టర్ మధు సుధన్ రావుకు విరాళంగా అందజేశారు. స్వర్గధామం అభివృద్ధి కొరకు తనవంతుగా సహాయం చేశానన్నారు. మార్కెట్ ప్రసాద్ ను బంధువులు పలువురు అభిమానులు అభినందనలు తెలిపారు .

# సార్వత్రిక ఎన్నికల్లో క్రాంతి కిరణ్ విజయం ఖాయం:నజీం పటేల్

**-ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ యూత్ వింగ్ ఆధ్వర్యంలో**

(రాయికోడ్ ౼ మండలంలోని మహబత్ పుర్ గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారం అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది... ఈ సమావేశంలో బీఅర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి నజీం పటేల్ , యుత్ అద్యక్షుడు అంజి ముదిరాజ్ పాల్గోన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ గెలుపుకై ప్రతి ఒక్కరం నడుము గట్టి పని చేయాలని, కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఎమ్మేల్యే క్రాంతి కిరణ్ గెలుపు ఖాయం తేలాల్సింది మెజారిటనే అన్నారు. ఈ సమావేశంలో బీఅర్ఎస్ నాయకులు అజిమోద్దిన్, ప్రభు, మోయిజోద్దిన్, అశోక్, శివ ముదిరాజ్, ఎం. రవి ,రాజు, మగలి ప్రభు, విజయేందర, జైపాల్, సి హెచ్ పాండు, ఎమ్ అశోక్ ,యాదుగొండ, శ్రీను తదిరులు పాల్గోన్నారు

# జిల్లా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ అధికారులకు చిక్కిన అవినీతి చేప

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 26:



నంద్యాల సబ్ రిజిస్టర్ జిల్లా కార్యాలయంలో ఏసీబీ అధికారులు చేసిన దాడుల లో అవినీతి చేప చిక్కింది.రుద్రవరం మండలం చిత్తరేనిపల్లె గ్రామం రైతు చెన్నప్ప తన పొలము చుక్కల భూమి నుండి తొలగించాలని గత నాలుగు నెలల క్రితం జిల్లా కలెక్టర్ విన్నవించగా సంబంధిత జిల్లా రిజిస్టర్ కార్యాలయానికి ఆదేశాలు ఇచ్చారు.కలెక్టర్ ఆదేశించినా కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్ రెడ్డి తనకు 30 వేలు ఇస్తే పని జరుగుతుందని రైతు కు చెప్పడంతో అంత ఇచ్చుకొలేనని20 వేలకు ఒప్పుకున్నారు.డబ్బు సర్దుబాటు కాకపోవడంతో 5 వేలు ఇస్తానని చెప్పడంతో డబ్బు నా డ్రైవర్ ప్రకాష్ కు ఇవ్వాలని చెప్పడంతో డబ్బును కార్యాలయం ఎదురుగా వున్న కూల్ డ్రింక్ దుకాణంలో ఇవ్వాలని చెప్పడంతో రైతు డ్రైవర్ కు 5 వేలు ఇస్తుండగా ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.ఈ దాడుల్లో ఎసిబి డిఎస్పీ వెంకటాద్రి సిఐ కృష్ణయ్య లు పాల్గొన్నారు.ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు లంచం అడిగితే ఎసిబి నీ ఆశ్రయించాలని పేర్కొన్నారు.

# చంద్రబాబుకు ఆపరేషన్..

కంటికి ఆపరేషన్:చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ఏపీ హైకోర్టులో హౌస్ మోషన్ పిటీషన్ దాఖలైంది. హైకోర్టులో దాఖలు చేసిన ఈ పిటీషన్లతో పాటుగా చంద్రబాబు ఆరోగ్యానికి సంబంధించిన నివేదికలను న్యాయవాదులు జత చేసినట్లు తెలుస్తోందిస్కిల్ కేసులో అరెస్ట్ అయిన చంద్రబాబు తొలి నుంచి క్వాష్ కోసమే ప్రయత్నం చేసారు. హైకోర్టులో క్వాష్ పిటీషన్ డిస్మిస్ కావటంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

సుప్రీంలో సుదీర్ఘ వాదనలు జరిగాయి. 17ఏ చంద్రబాబుకు వర్తిస్తుందని..గవర్నర్ అనుమతి లేకుండా అరెస్ట్ చేయటం సరి కాదని చంద్రబాబు తరపు న్యాయవాదులు వాదించార. అయితే, 17ఏ సవరణకు ముందే స్కిల్ కేసు విచారణ ప్రారంభమైందని..చంద్రబాబుకు ఈ సెక్షన్ వర్తించదని సీఐడీ తరపు న్యాయవాదులు కోర్టు ముందు గత తీర్పులను ప్రస్తావన చేసారు.

హౌస్ మోషన్ పిటీషన్:రెండు వైపుల వాదనలు విన్న సుప్రీంకోర్టు నవంబర్ 8వ తేదీకి తీర్పు రిజర్వ్ చేసింది. ఇదే సమయంలో ఫైబర్ కేసులో మధ్యంతర బెయిల్ ను వచ్చే నెల 9వ తేదీన విచారణకు నిర్ణయించింది. ఈ సమయంలోనే స్కిల్ స్కాంలో హైకోర్టులో బెయిల్, మధ్యంతర బెయిల్ కోసం దాఖలు చేసిన అనుబంధ పిటీషన్ లపైన వెకేషన్ బెంచ్ రేపు (శుక్రవారం) విచారణ జరపనుంది. న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యతిర్మయి ప్రతాప బెంచ్ ముందు శుక్రవారం 8వ కేసుగా ఈ బెయిల్ పిటీషన్ విచారణ జాబితాలోకి వచ్చింది.

స్కిల్ కేసులో ఏసీబీ కోర్టు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించటంతో చంద్రబాబు హైకోర్టును ఆశ్రయించారు. ఈ నెల 19న హైకోర్టు ఈ పిటీషన్ పై విచారణ జరిపి వెకేషన్ బెంచ్ ముందకు వాయిదా వేసింది. చంద్రబాబుకు సంబంధించిన వైద్య నివేదికలను 27 నాటి విచారణకు కోర్టు ముందు ఉంచాలని రాజమహేంద్రవరం కేంద్రం కారాగార అధికారులను ఆదేశించింది.

నిర్ణయంపై ఉత్కంఠ:చంద్రబాబుకు సంబంధించిన వైద్య నివేదికలను 27 నాటి విచారణకు కోర్టు ముందు ఉంచాలని రాజమహేంద్రవరం కేంద్రం కారాగార అధికారులను ఆదేశించింది. సుప్రీంలో క్వాష్ తీర్పు పైన ఆసక్తి నెలకొంది. వచ్చే నెల 8, 9 తేదీల్లో సుప్రీంలో చంద్రబాబుకు సంబంధించిన కీలక తీర్పులు వెలువడే అవకాశం ఉంది. ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో చంద్రబాబు బెయిల్ పైన రాజకీయంగానూ టీడీపీలో చర్చ మొదలైంది. దీంతో, చంద్రబాబు మధ్యంతర బెయిల్ విషయంలో హైకోర్టు విచారణ తరువాత ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఉత్కంఠకు కారణం అవుతోంది

# సబ్బండ వర్గాల అభ్యున్నతి కేసీఆర్ ప్రభుత్వం దేయం

సదాశివనగర్

అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి చేయాలని సంకల్పంతో కేసిఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని టిఆర్ఎస్ నాయకులు ప్రజలకు వివరించారు .సదాశివనగర్ మండలం తిరుమనపల్లి గ్రామంలో గురువారం ప్రచారానికి శ్రీకారం చుట్టారు .ఈ సందర్భంగా వృద్ధులను మహిళలను కలిసి కెసిఆర్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోను సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు .వృద్ధులకు మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వస్తే ఐదువేల రూపాయల 16 రూపాయల పింఛన్ వస్తుందని అన్నారు వికలాంగులకు 6016 రూపాయల పించిని వస్తుందన్నారు అలాగే నిరుపేద కుటుంబ లకు 400కే గ్యాస్ సిలిండర్ అందజేయనున్నట్లు కేసిఆర్ ప్రకటించారన్నారు అంతేకాకుండా భూమి ఉన్న వారికే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు ఐదు లక్షల బీమా సౌకర్యం నట్లు కేసీఆర్ నిర్ణయించారన్నారు .ఈ పథకాలే కాకుండా రైతుబంధు ఏడాదికి 16,000 పెంచడం జరిగిందని వివరించారు .మహిళలకు జీవన భృతి కింద నెలకు ఇవ్వనున్నట్టు కేసీఆర్ 3000 రూపాయలు కెసిఆర్ ప్రకటించారని తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో పేదరికం బోయి ప్రజలందరూ గౌరవంగా బతకాలని సంకల్పంతోనే కేసీఆర్ పరిపాలిస్తున్నారన్నారు .ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బోలిపల్లీ మహేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ నెంబర్ మోయినుద్దీన్ ,మాజీ జెడ్పిటిసి పడగల రాజేశ్వరరావు, టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు గైని రమేష్ ,ఆ గ్రామానికి చెందిన పార్టీ అధ్యక్షుడు నారాయణ ,మాజీ సర్పంచ్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బిఎస్పి లో చేరిన గొర్రేకల్ బి.ఆర్.ఎస్. ఉపసర్పంచ్ జ్యోతి భర్త బాయికాడి విజయ్

(అందోల్

వట్పల్లి మండలం గోరేకల్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ ఉప సర్పంచ్ జ్యోతి భర్త బాయ్ కాడి విజయ్ అందోల్ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.ముప్పారం ప్రకాశం సమక్షంలో గురువారం బిఎస్పి పార్టీలో చేరినారు.

ఈ సందర్భంగా డా.ముప్పారం ప్రకాశం మాట్లాడుతూ అందోల్ అభివృద్ధి జరగాలంటే కేవలం బిఎస్పీ ద్వారా మాత్రమే సాధ్యమని, ప్రజా ప్రతినిధులకు సరైన గౌరవము దక్కాలంటే, అది కేవలం మాతోనే సాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో అందోల్ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు పల్లె కుమార్ గౌడ్, వట్టిపల్లి మండల అధ్యక్షుడు పల్ల కిరణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు తంపులూరు రమేష్, గొర్రెకల్ గ్రామ నాయకులు గుడిసె సంజు, మాదిగ ఎలిషా, బోరంచ మోహన్, బద్ది సునీల్, బి.సురేందర్, రమేష్, శ్యామయ్య, బుర్ర అనిల్ కుమార్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ఏపీటీఎఫ్ ధర్నాకు పిలుస్తుంది రా! కదలిరా!!

## -ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి. మాధవ స్వామి.

ఆంధ్ర ప్రగతి బనగానపల్లె అక్టోబర్ 26:

ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులుగా 30 నుండి 40 సంవత్సరాల సేవ చేసి విశ్రాంత సమయంలో ఎటువంటి సామాజిక భద్రత లేని జిపిఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ పాత పెన్షన్ సాధనకై ఈనెల 29వ తేదీ ఏపీటీఎఫ్ ధర్నాకు పిలుపునిస్తుంది. కనుక రాష్ట్రం నలుమూల నుండి ఉద్యోగ ఉపాధ్యాయ మిత్రులారా ధర్నా విజయవంతం కొరకు కదలి వచ్చి జిపిఎస్ ను వ్యతిరేకిస్తూ మన నిరసన తెలియజేయాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.మాధవస్వామి పిలుపునిచ్చారు. బనగానపల్లె ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా గాంధీ విగ్రహం దగ్గర రాష్ట్రస్థాయి ధర్నా పోస్టర్స్ ను విడుదల చేయు సందర్భంగా మాట్లాడడం జరిగింది.




కేంద్ర ప్రభుత్వం 2004 కంటే ముందు నియమించబడిన ఉద్యోగ ఉపాధ్యాయులను పాత పెన్షన్ లోకి తీసుకురావాల్సిందిగా మెమో జారీ చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ వారిని కూడా జిపిఎస్ విధానంలోకి తీసుకురావడం అన్యాయమని వెంటనే 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పెన్షన్ వర్తింపజేయాలని కోరారు.ఉద్యోగుల ఉపాధ్యాయుల ముఖంలో సంతోషం నింపుతానని చెప్పి ఆర్థికపరమైన అంశాలు ఎప్పటికప్పుడు తీరుస్తానని చెప్పిన ముఖ్యమంత్రి ఈరోజు మాట తప్పి మడమతిప్పి 31 వేల కోట్లకు పైగా బకాయిలను విడుదల చేయకుండా ఉద్యోగ ఉపాధ్యాయుల ముఖాలలో దుఃఖాన్ని మిగిల్చారని వెంటనే బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అలాగే కాంట్రాక్ట్ ఔషధం ఉపాధ్యాయులకు దాదాపు మూడు నెలలుగా జీతాలు లేక చిన్నపిల్లలు దాచుకునే చిల్లర డబ్బులతో జీవనం సాగిస్తున్న దుర్భర పరిస్థితి ఏర్పడిందని కనుక వెంటనే వారికి జీతాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేసే 117 జీఓ ను వెంటనే రద్దుచేసి ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.

ఆంగ్ల బోధనకు సమాంతరంగా మాతృభాషను కంటిన్యూ చేయాలని అలాగే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 35 వేల ఉపాద్య పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం గాంధీ విగ్రహం ఎదురుగా ధర్నా పోస్టర్స్ ను విడుదల చేశారు

# ఈ నాలుగున్నరేళ్లలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమైనా వచ్చిందా..?

మనవడు దేవాన్ష్ ను చూడక 48 రోజులు అయింది. తిరుపతిని ఎన్టీఆర్ ఎలా అభివృద్ధి చేశారో మీ అందరికీ తెలుసు. తిరుపతి వెంకటేశ్వరస్వామి సన్నిధిలో నిత్యాన్నదానాన్ని ఎన్టీఆర్ ప్రవేశపెట్టారు. తర్వాత చంద్రబాబునాయుడు కూడా తిరుపతిని అభివృద్ధి చేశారు. రాష్ట్రంలో ఎన్నో పుణ్యక్షేత్రాలను కూడా చంద్రబాబు అభివృద్ధి చేశారు. భక్తి కోసం వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పిస్తే ప్రశాంతతో ఉంటారని అభివృద్ధి చేశారు. దేవాలయాలకు వచ్చే ఆదాయంతో పుణ్యక్షేత్రాలు మరింత అభివృద్ధి చేయవచ్చు. 2014లో చంద్రబాబు సీఎం అయ్యాక రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక రంగాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. అనంతపురం జిల్లాను ఆటోమెబైల్ హబ్ గా మార్చారు. చిత్తూరు జిల్లాను ఎలక్ట్రానిక్ మ్యానిఫ్యాక్చరింగ్ హబ్ గా తీర్చిదిద్దారు. గతంలో రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమల్లో ఇప్పుడు ఒకటి రెండు తప్ప అన్నీ రాష్ట్రం నుండి వెళ్లిపోయాయి. మన రాష్ట్రానికి రావాల్సిన పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు వెళ్తున్నాయి. మన రాష్ట్ర యువతకు రావాల్సిన ఉద్యోగాలున్నీ పక్క రాష్ట్రాల యువతకు పోతున్నాయి. అమర్ రాజా బ్యాటరీస్ ఈ జిల్లాలో 30 ఏళ్లుగా ఉంది..వాళ్లనూ ఇబ్బందులు పెట్టారు. రూ.9,300 కోట్ల పెట్టుబడిని తెలంగాణలో పెట్టారు..దీంతో అక్కడి యువతకు ఉద్యోగాలు కల్పించారు. నేను కూడా హెరిటేజ్ నిడిపిస్తున్నా..ఏపీ, తమిళనాడు, కర్నాటక, కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీలో హెరిటేజ్ ఉంది. మమ్మల్ని వాళ్లు ఆహ్వానించి పరిశ్రమకు ఏం కావాలో అడుతారు..అన్నీ ఇచ్చి పెట్టుబడుల్లో ముందుకు తీసుకెళ్తారు. ఏనాడూ మమ్మల్ని భయపెట్టలేదు. చంద్రబాబు ఉమ్మడి సీఎంగా ఉన్నప్పుడు హైదరాబాద్ కు ఐఎస్బీ తీసుకొచ్చారు..దాని వెనక చంద్రబాబు ఎంతో కష్టం ఉంది. ఈ ఐఎస్బీలో ఒక్క సీటు కూడా ప్రభుత్వ కోటా కింద ఇవ్వమబోమని చెప్పారు..దానికి చంద్రబాబు మీ సంస్థ హైదరాబాద్ లో ఉంటే చాలు...మాకు ఏమీ వద్దు అని అన్నారు. దీంతో ఇప్పుడు వేలమంది విద్యార్థులు అక్కడ చదివి ఉద్యోగాలు చేస్తూ లక్షల్లో జీతాలు తీసుకుంటున్నారు. కానీ ఈ ప్రభుత్వం మాత్రం పెట్టుబడి దారులను హింసించి, భయపెట్టి బయటకు పంపిస్తున్నారు. అందరినీ భయపెట్టి కేసులు పెడుతున్నారు. చంద్రబాబు రాజకీయ జీవితం ఎస్వీ యూనివర్సిటీలో స్టూడెంట్ లీడర్ గా ప్రారంభించారు. ఆయన అరెస్టును నిరసిస్తూ యూనివర్సిటీలో ఆయన అభిమానులు దిష్టిబొమ్మను దహనం చేస్తే హత్యాయత్నం కేసులు పెట్టారు. జనసేన మహిళా నాయకలు మీడియాతో మాట్లాడితే కేసులు పెట్టారు. శ్రీకాళహస్తిలో దీక్షలు చేస్తే కేసులు పెట్టారు. ఇదా రాష్ట్ర గొప్పతనం.? మన రాష్ట్రం ఎలా అవుతుందో...భవిష్యత్ ఏంటో అంతా ఆలోచించాలి. నా పోరాటంలో మహాత్మ గుర్తొస్తున్నారు. ఆయన స్వాతంత్ర్యం కోసం పోరాటం చేశారు.. మనం ఇప్పుడు రాష్ట్రంలో ఈ ప్రభుత్వంతో స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నాం. ఈ కార్యక్రమానికి నేను రాకముందు చనిపోయిన కార్యకర్తల కుటుంబాలను పరామర్శించాలని చంద్రబాబు చెప్పారు. టీడీపీ ఎప్పుడూ వారికి అండగా ఉంటుందని చెప్పారు. నిన్న, ఇవాళ చూశాను..లక్షల మందికి ఆయనపై అభిమానం ఉంది..అది ఆయనపై మీకున్ నమ్మకం..ఇందుకు నాకు చాలా గర్వంగా ఉంది. మహాత్మాగాంధీ రెండు విషయాలు చెప్పారు. అవేంటంటే...ఈ రోజు మనం పోరాటం మన భవిష్యత్ కోసం, మనం చేసే పోరాట బలంతో గెలుపు తథ్యం అని చెప్పారు. అందుకే కలిసి కట్టుగా నడుం బిగించి ఎన్టీఆర్ ఇచ్చిన పౌరుషంతో, చంద్రబాబు ఇచ్చిన క్రమశిక్షణతో పోరాడుదాం." అని భువనేశ్వరి పిలుపునిచ్చారు.

# చుక్కల భూముల తొలగింపు పై ఏసీబీ అధికారుల రహస్య విచారణ.

ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 24:

చుక్కల భూముల వివాదాల తొలగింపు సంబంధించి ఏసీబీ అధికారులు రహస్య విచారణ చేపట్టినట్లు సమాచారం. గురువారం నంద్యాలలో నీ జిల్లా రిజిస్టర్ కార్యాలయంపై ఉమ్మడి కర్నూలు జిల్లా ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి ఒక రైతు నుండి 5వేల రూపాయలు చుక్కల భూములు తొలగించడానికి తీసుకొని ఉండగా దాడులు నిర్వహించి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. దీంతో తీగలాగితే డొంక కదిలినట్లుంది. ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు పరిస్థితులను బట్టి రైతులకు సంబంధించి చుక్కల భూములు తొలగింపు మార్పు చేర్పులపై చట్టాలను సవరిస్తూ ఆదేశాలు ప్రభుత్వాలు జారీ చేయడం జరుగుతుంది . దీనివల్ల నిజమైన రైతులకు మేలు జరుగుతుందో లేదో కానీ రెవెన్యూ మరియు జిల్లా రిజిస్టర్ కార్యాలయాలకు ఇవి కాసుల పంట పండిస్తున్నాయని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. సామాన్య రైతులకు న్యాయం జరుగుతుందో లేదో కానీ బలి అయ్యేది మాత్రం సామాన్య రైతులేనని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు తమ చుక్కల భూములను కరెన్సీ నోట్లతో చుక్కలు లేకుండా సరిదిద్దుకుంటున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. సాధారణంగా చుక్కల భూములను తొలగించాలంటే మొదట రైతు లేదా సంబంధిత వ్యక్తి తాసిల్దార్ కార్యాలయానికి దరఖాస్తు




చేయాల్సి ఉంటుంది. అనంతరం పంచాయతీ కార్యాలయంలో చుక్కల భూములకు సంబంధించి వివాదాలు ఉంటే ఫిర్యాదు చేయవచ్చని మార్గదర్శక ల లో పేర్కొననున్నట్లు సమాచారం. అనంతరం మరో మారు గ్రామపంచాయతీలో సంబంధించి నోటి సుజారి చేసి అభ్యంతరాలు కోరే అవకాశం ఉన్నట్టు తెలుస్తుంది. తదనంతరం తాసిల్దార్ కార్యాలయం నుండి ఆర్డిఓ మరియు జెసి కార్యాలయాలకు సంబంధిత వివరాలను నివేదిక రూపంలో తెలియ పరచాల్సి ఉంటున్నట్లు తెలుస్తుంది . అక్కడి నుండి జేసీ మరియు కలెక్టర్ తుది నిర్ణయంతో జిల్లా రిజిస్టర్ కార్యాలయానికి చుక్కల భూములు తొలగించాలని లేదా అలాగే ఉంచాలని ఆదేశాలు జారీ అయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీనిని ఆధారంగా చేసుకుని జిల్లా రిజిస్టర్ కార్యాలయం మార్పు చేర్పులకు సంబంధించి ఒక నిర్ణయం తీసుకొని సంబంధిత రైతుకు ఆర్డిఓ జెసి మరియు జిల్లా కలెక్టర్ మార్పు చేర్పుల విషయమై రికార్డుల రూపంలో




సమాచారాన్ని అందజేయాల్సి ఉంటుంది. ఇదే అదునుగా భావించి నంద్యాల జిల్లా రిజిస్టర్ కార్యాలయంలో ఒక రైతు నుండి 5000 రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. నంద్యాల జిల్లాలోని రెవెన్యూ మరియు ఆర్డీవో కార్యాలయాల్లో ఎన్ని దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి అవి ఏ స్థాయిలో ఉన్నాయి ఎందుకు ఉన్నాయి అనే వాటిపై ఆరా తీస్తున్నట్లు సమాచారం. మహానంది, బండి ఆత్మకూర్, నంద్యాల, సిరివెళ్ల, రుద్రవరం, గోస్పాడు మండలాలతో పాటు ఇతర మండలాలకు సంబంధించి ఏసీబీ అధికారులు వివరాల కొరకు ఆరా తీస్తున్నట్లు తెలుస్తుంది. జెసి మరియు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏమైనా పెండింగ్ ఉన్నాయా లేక జిల్లా రిజిస్టర్ కార్యాలయంలో పెండింగ్ లో ఉన్నాయా కారణాలు ఏమిటి అనే వాటిపై కూడా ఆరా తీస్తున్నట్లు తెలుస్తుంది

# భారత్‌లోనే అత్యధిక నిరుద్యోగం

న్యూఢిల్లీ, అక్టోబర్ 26 ):

కేంద్రంలోని మోదీ సర్కారు పాలనలో భారత్ అన్ని రంగాల్లో నూ తిరోగమనం చెందుతున్నది. ప్రపంచ ఆకలి సూచీలో భారత్ అట్టడుగున నిలిచినట్లు ఇటీవలి నివేదికలో వెల్లడైన విషయం తెలిసిందే. పొరుగుదేశాలతో పోలిస్తే భారత యువతలో నిరుద్యోగిత రేటు అధికంగా ఉన్నట్టు ప్రపంచబ్యాంకు నివేదిక వెల్లడించింది. భారత్‌తో పోలిస్తే పాకిస్థాన్, బంగ్లా దేశ్, భూటాన్‌లో పరిస్థితులు మెరుగ్గా ఉన్నట్టు పేర్కొన్నది. దేశంలో నిరుద్యోగం అతిపెద్ద సమస్యని 15-34 ఏండ్ల వయస్కుల్లో సుమారు 36 శాతం మంది అభిప్రాయపడ్డారు. లోక్‌నీతి-సీఎస్‌డీఎస్ సర్వేలో ఈ విషయం వెల్లడైంది.

# అవినీతికి నిలయంగా మారిన (సబ్) రిజిస్టర్ కార్యాలయాలు.

## -జిల్లా కలెక్టర్ ఆదేశాలు పాటించని అధికారులు.




ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 26:
ప్రభుత్వ ఉద్యోగం...లక్షల్లో జీతాలు...ఆశ చెడ్డది..కార్యాలయం లోకి అడుగుపెడితే చాలు..చిన్న పని చేయాలన్నా వేలల్లో లంచం లేనిదే ఆ కార్యాలయంలో పనులు జరగవని భాదితులు ఆరోపిస్తున్నారు.కార్యాలయం కు వచ్చే వారి నుంచి జలగల్లా ఫీక్కుతింటారని కొందరు భాదితులు పేర్కొంటున్నారు.కొన్నేళ్లుగా రైతన్నలు చుక్కల భూములతో ఇబ్బందులు పడుతున్నారు.సరైన సమయంలో వర్షాలు పడక వున్న భూములు కొందరివి చుక్కల భూములు గా ప్రభుత్వం గుర్తించడంతో అమ్ముకోవడానికి వీలు లేకుండా పోయింది.రైతన్నల కష్టాలను గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి చుక్కల భూములను తొలగించి రైతన్నలను ఆదుకోవాలని అధికారులకు ఆదేశించారు.ముఖ్యమంత్రి నిర్ణయంతో చుక్కల భూములు ఉన్న రైతన్నలు ఎంతో సంతోషించారు.ఈ నేపథ్యంలోనే ఓ రైతన్న తనకు ఉన్న చుక్కల భూమి నుంచి విముక్తి చేయాలని జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు.దేవుడు కరుణించిన పూజారి వరం ఇవ్వరనే సామెతల కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్ చేస్తూ ఓ అధికారి లంచం కోసం కక్కుర్తి పడి కటకటాల పాలయ్యాడు.లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా జిల్లా సబ్ రిజిస్టర్ కార్యాలయం లో పనిచేస్తున్న కిరణ్ కుమార్ రెడీ ఎసిబి అధికారులకు పట్టుబడ్డారు.ఎసిబి డిఎస్పీ వెంకటాద్రి మీడియా కు తెలిపిన వివరాల మేరకు ఆళ్లగడ్డ నియోజకవర్గం రుద్రవరం మండలం,ఆలమూరు గ్రామం,చిత్తరేని పల్లె గ్రామానికి చెందిన చెన్నప్ప అనే రైతు తనుకు వున్న 3 ఎకరాల 20 సెంట్ల భూమి చుక్కల భుమిగా ఉందని ,చుక్కల భూమి నుంచి విముక్తి చేయాలని మూడు నెలల క్రితం జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలానీ సామున్ దృష్టికి తీసుకుని పోయారని ఎసిబి డిఎస్పీ పేర్కొన్నారు.రైతు సమస్యకు స్పందించిన కలెక్టర్ వెంటనే జిల్లా సబ్ రిజిస్టర్ కార్యాలయం అధికారులకు నెల లోపు రైతు కు చెందిన పొలానికి చుక్కల భూమి నుంచి విముక్తి చేయాలని ఆదేశించారని అన్నారు. రైతు చెన్నప్ప కార్యాలయం కు వెళ్లి చుక్కల భూమి విషయం అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లారని అన్నారు.కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్ రెడ్డి నీకు చెందిన చుక్కల భూమి కి విముక్తి లభించాలంటే 30 వేలు లంచం ఇస్తే పని నేను చేయిస్తానని రైతుకు చెప్పారని అన్నారు.అధికారి చెప్పిన 30 వేలు ఇవ్వలేక చివరకు 20 వేలు ఇస్తానని రైతు ఒప్పుకున్నారని అన్నారు.డబ్బు సర్దుబాటు కాకపోవడంతో 5 వేలు ఇస్తానని అధికారికి చెప్పడంతో సరే అని చెప్పి డబ్బు ఇక్కడ వద్ద మా డ్రైవర్ కు ఇవ్వాలని రైతుకు చెప్పారని అన్నారు.డి అర్ ఓ డ్రైవర్ ప్రకాష్ రెడ్డి కి డబ్బు ఇవ్వాలని చెప్పారని అన్నారు.కార్యాలయం కు ఎదురుగా వున్న కూల్ డ్రింక్ దుకాణంలో డ్రైవర్ ప్రకాష్ రెడీ కి రైతు చెన్నప్ప 5 వేలు లంచం ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు ఎసిబి డిఎస్పీ పేర్కొన్నారు.కార్యాలయంలో జరిన విషయాన్ని బాధిత రైతు పిర్యాదు చేయడంతో వల పన్ని పట్టుకున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు పట్టించుకోకుండా కేవలం డబ్బు కోసం రైతును మూడు నెలలుగా కార్యాలయం చుట్టూ తిప్పిన్చు కుంటున్నారని ఎసిబి డిఎస్పీ పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు లంచం అడిగితే ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఎసిబి టోల్ ఫ్రీ నంబర్ 14400 కు సమాచారం అందిస్తే,అందించినవారి పేర్లు గోప్యంగా ఉంచుతామని అన్నారు.మరో వైపు ఆ కార్యాలయంలో పని చేస్తున్న కొందరు ఫెవికల్ వీరుల్లా తిష్ట వేసుకొని కార్యాలయం లోకి అడుగు పెట్టే వారి పనులకు లంచాల రూపంలో జలగళ్ళా పిక్కుతింటున్నారని కొందరు భాదితులు పేర్కొంటున్నారు.పెద్ద చేప దొరికింటే భాగుండేదని,చిన్న చేప దొరికిందని ప్రజలు వాపోతున్నారు.ఆ కార్యాలయంలో చిన్న పనులకు లంచాలు ఇచ్చి బాధపడిన భాదితులు పదుల సంఖ్యలో వున్నట్టు తెలుస్తోంది.నంద్యాల జిల్లా కావడంతో ప్రభుత్వ కార్యాలయాల్లో లంచం లేనిదే పనులు జరగడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.మరో వైపు జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పై ఎసిబి దాడులు జరుగుతుండడంతో తహశీల్దార్ కార్యాలయం పక్కన వున్న అస్సురెన్సుల జిల్లా రిజిస్టర్ కార్యాలయం వేల, వెల పోయింది.దాడుల నేపథ్యంలో తెలుసుకున్న డాక్యుమెంట్ రైటర్లు తమ దుకాణాలు మూసి పలాయనం చిత్తగించారు.తాలూకా పోలీస్ స్టేషన్ ఎదురుగా వున్న కాంప్లెక్స్ లో వేల రూపాయలు అద్దెకు తీసుకొని ఉదయం నుంచి రాత్రి వరకు డాక్యుమెంట్ రైటర్లతో బిజీగా ఉన్న కాంప్లెక్స్ బోసిపోయింది.రిజిష్టర్ కార్యాలయంలో ప్రజల కంటే డాక్యుమెంట్ రైటర్లే అధికంగా కనిపిస్తుంటారు.రిజిష్టర్ కార్యాలయాల్లో డాక్యుమెంట్ రైటర్లను లోపలికి అనుమతులు లేకున్నా వారు లేకుంటే పనులు జరగవు అన్నా విధంగా ఎసిబి అధికారులు దాడులు చేస్తే కార్యాలయాలు బోసి పోతాయి అనేది నిజం.లంచం లేనిదే రిజిస్ట్రేషన్ లు కావు అన్నది సత్యం.


-ఎసిబి అధికారులకు పట్టుబడిన జూనియర్ అసిస్టెంట్.

..30వేల లంచం కోసం ఆశపడి...కటకటాల పాలు.

-ఆ కార్యాలయంలో లంచం లేనిదే పనులు కావటంటున్న ప్రజలు.

-పెద్ద చేపపట్టుబడి ఉంటే బాగుండేదని భాదితులు ఆరోపణ.

-ఎసిబి కి పట్టుబడిన జూనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్ రెడ్డి.








# సంపాదకీయం

# ఎన్నికల్లో కార్పోరేట్ ఆస్పత్రుల దోపిడీపై చర్చించాలి !

గురువారం 26-10-2023

దేశంలో వైద్యం అత్యంత ఖరీదైన సరుకుగా మారింది. ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేస్తున్నామని చెబుతున్నా.. ప్రైవేట్ ఆస్పత్రికి పోనిదే ప్రాణం దక్కడం లేదన్న భావన బలపడింది. ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తే..ఆరోగ్యశ్రీల పేరుతో కార్పోరేట్ ఆస్పత్రులకు సంతర్పణ తప్పేది. కానీ ఈ తరహా పద్దతిలో పాలకులు ఆలోచన చేయడం లేదు. ఇటు ఆస్పత్రులను కార్పోరేట్‌కు దీటుగా అభివృద్ది చేస్తున్నామని చెబుతూనే..వందలకోట్లు కార్పోరేట్ ఆస్పత్రుల కు తగలేస్తున్నారు. ఇదంతా కేవలం కార్పోరేట్ గద్దలను పోషించడానికి తప్ప మరోటి కాదు. ఎన్నికలు జరుగుతన్న వేళ వైద్యారోగ్యంపై ఎవ్వరూ మాట్లాడడం లేదు. ప్రజలు కూడా ఎక్కడా తమ సమస్యలను ప్రస్తావించడం లేదు. ఆరోగ్యశ్రీలో లిమిట్ పెంచాలన్న ఆలోచనలు తప్ప పేదలకు గ్రామస్థాయికి వైద్యాన్ని తీసుకుని వెళ్లాలన్న ప్రకటనలు ఖచ్చితమైన హామీల రూపంలో రావడం లేదు. విద్య,వైద్యం విషయంలో పాలకులకు దూరదృష్టి లేకుండా పోయింది. కనీసం ఎన్నికల్లో దీనిపై చర్చించాలి. కార్పోరేట్ దోపిడీని ప్రజలే చర్చించాలి. వీటి దోపిడీకి ముకుతాడు వేయగలగాలి. లేకుంటే దోపిడీకి అడ్డూ అదుపు లేకుండా పోతుంది. దేశంలో ప్రతి సంవత్సరం 29 లక్షల కోట్ల రూపాయల వైద్య వ్యాపారం జరుగుతోంది. ఇందులో తెలుగు రాష్ట్రాల్లో కూడా వేల కోట్ల రూపాయలను ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రభుత్వం తగలేస్తున్నది. కార్పోరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్య సేవలు ప్రజలకు అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ప్రజల జేబులు ఖాళీ కానిదే వైద్యం అందడం లేదు. ఈ క్రమంలో లెక్కలు వేస్తే పేద, దిగువ మధ్యతరగతి ప్రజలు తమ ఆదాయంలో సుమారు 35నుండి 41శాతం వైద్యం కోసం ఖర్చు చేస్తున్నట్లు గణాంకాలు చెబుతు న్నాయి. విద్యా, వైద్య రంగాల నుండి ప్రభుత్వం తప్పుకోవడం పెరిగేకొద్దీ ప్రజలపై భారాలు మరింతగా పెరుగుతున్నాయి. ప్రభుత్వాలు ఆరోగ్యశ్రీ పేరుతో ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులకు వేలకోట్ల రూపాయ లు దోచి పెడుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు విద్యా వైద్యం ప్రైవేటీ కరణకే తోడ్పడుతున్నాయి. దీనికితోడు ఎవరైనా కార్పోరేట్ ఆస్పత్రికి వెళ్లి డాక్టర్‌కు చూపించుకోవాల నుకుంటే..కనీసం 25 నుంచి 50 వేల వరకు వివిధ రూపాల్లో పరీక్షల పేరుతో గుంజుతున్నాయి. పేదలు వైద్యం కోసం అప్పుల మీద ఆధారపడుతున్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు పొందడానికి అనుమతి వచ్చే లోపుగానే వివిధ రకాల పరీక్షల పేరుతో ప్రైవేట్ ఆసుపత్రులు వేల రూపాయలు రోగుల నుండి లాగేస్తున్నారు. తమ ఆదాయం కంటే ఖర్చులు పెరగడం వల్ల పేద, దిగువ మధ్యతరగతి ప్రజలు తమకున్న చిన్న ఇల్లు, కొద్దిపాటి భూమి, ఇతర ఆస్తులను కోల్పోయి మరింతగా పేదరికంలోకి దిగజారు తున్నారు. మందుల మీద చేసే ఖర్చుల వల్ల దేశంలో 3.4 కోట్ల మంది ప్రజలు దారిద్య్రంలోకి నెట్టబడు తున్నారని అంచనాలు ఉన్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం అంటే ప్రజల మానసిక, శారీరక శ్రమలను కాపాడు కోవడమే. ప్రజలు ఆరోగ్యంగా ఉండడం అంటే... సమజాం ఆరోగ్యంగా ఉందని గుర్తించాలి. అందుకనే ప్రభుత్వాలే ఆసుపత్రుల నిర్వహణ బాధ్యతను స్వీకరించాయి. వైద్య రంగంలో ప్రైవేట్ వైద్యం చాలా కాలం నుండి ఉన్నప్పటికీ అది చాలా తక్కువ మోతాదులో పట్టణాలు లేదా మహానగరాల్లో ఉండేది. ప్రైవేటీకరణ విధానాలే పాలకుల విధానాలుగా మారడంతో ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌లకు బీజంపడింది. వీటికి ప్రభుత్వాలు అనుమతులు ఇవ్వడం పెరిగి వైద్యం పెద్ద వ్యాపారంగా మారింది. ఆ తర్వాత ఈ రంగంలోకి గద్దల లాంటి పెద్ద కార్పొరేట్ కంపెనీలు చొరబడ్డాయి. ప్రజలకు ఆరోగ్యాన్ని అందించాలనే స్ఫూర్తి నీరుగారిపోయింది. కార్పోరేట్ హాస్పటల్స్ వ్యాపారం వేగంగా విస్తరించింది. ఈ ఆసుపత్రుల నిర్మాణానికి బ్యాంకు రుణాలు, నిర్వహణ కోసం విద్యుత్ రాయితీలు, నీటి వాడకంపై సబ్సిడీలు, యంత్రాల దిగుమతులకు ప్రత్యేక రాయితీలు కల్పించి వీటిని ప్రభుత్వాలు పెంచి పోషించాయి. ఇవి బతికి బట్టకట్టి బలపడాలంటే ప్రభుత్వ ఆసుపత్రులను చంపేయాలి. అందుకోసం తగినంత సిబ్బందిని నియమించక పోవడం, మందులు, పరికరాలు అందించక పోవడం, నిధులు కోత కోయడం ఒక విధానంగా ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. ఇన్ని చేసినా ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రుల మీద నమ్మకం కొనసాగింది. కారణం అక్కడ ఉచితంగా వైద్యం అందడమే కాక నిపుణులైన వైద్యులు, సిబ్బంది ఉండడం. ప్రైవేట్ రంగం పట్ల వున్న భయం కూడా ఓ కారణంగా చూడాలి. ఈ భయాన్ని పోగొట్టేందుకు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉన్నత వైద్యాన్ని ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా పొందడానికి విధానాలను మార్చారు. దీంతో ఇక వారి దోపిడీకి అడ్డూ అదుపులేకుండా పోతోంది. వేలకోట్లను ఎలా ఆదా చేయాలో ఆలోచించని పాలకులు వారికి ఎలా ఈ వేలకోట్లను అందించాలా అన్న దాని నుంచే కార్పోరేట్ వైద్యం కోసం ఆరోగ్యశ్రీ లాంటి పథకాలను మరింత వేగంగా అమలు చేస్తున్నారు. ఎన్నికలు జరుగుతున్న వేళ ఈ దోపిడీపై చర్చ జరగడం లేదు. ప్రైవేట్ ఆసుపత్రులకు ప్రభుత్వ సొమ్ము అప్పగించి వాటిని బలోపేతం చేయడం, పలు సేవలను ఈ పథకం ద్వారా ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం పొందడానికి అవకాశం కల్పించడంతో ప్రజలకు కూడా కార్పోరేట్ వైద్యంపై మోజు పెరిగింది. నిజానికి ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేస్తే ఈ సమస్య ఉండేది కాదు. ఈ సేవలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా పొందవచ్చు కాని ఆచరణలో ప్రైవేట్ ఆసుపత్రుల కు రోగులను తరమడానికే ఈ విధానాలు తోడ్పడ్డాయి. అందుకనే జిల్లా, తాలుకా కేంద్రాల్లో పెద్ద పెద్ద ప్రైవేట్ ఆసుపత్రులు వెలుస్తున్నాయి. అన్ని రకాల హంగు ఆర్భాటాలతో ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేసే అవకాశాన్ని పొందుతున్నాయి. ఎన్నికల సమయంలో వైద్యంపై ప్రధానంగా చర్చ జరగాలి. కార్పోరేట్ దోపిడీని ఎక్కడికక్కడ చర్చించాలి. పాలకుల ముందు దీనిని ఎజెండాగా చేయాలి.

# స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ప్రభుత్వం డస్ట్‌బిన్‌లుగా మార్చింది

## -గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం,అక్టోబర్26 ):
ఆంధ్రా యూనివర్సిటీలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను గురువారం ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ.. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల పనితీరుపై బహిరంగ చర్చకు సిద్ధమని ప్రకటించారు. మంత్రులు, సలహాదారులు, సామంతులు ఎవరు వచ్చిన చర్చకు రెడీ అని సవాల్ విసిరారు. స్కిల్ సెంటర్లలో అక్రమాలు జరిగినట్టు నిరూపించగలిగితే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకోవడానికి సిద్ధమన్నారు. జగన్ ప్రభుత్వం డెవలప్‌మెంట్ సెంటర్లను డస్ట్ బిన్‌లుగా మార్చేసిందని గంటా శ్రీనివాసరావు విమర్శించారు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కింద ఏర్పాటైన కేంద్రాలలో వేలాది మంది ట్రైనింగ్ అయ్యారన్నారు. రాజకీయ కారణాలతో స్కిల్ సెంటర్లను భ్రష్టుపట్టించారని మండిపడ్డారు. పొలిటికల్ రివెంజ్‌తోనే చంద్రబాబుపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కోర్టులు వెకేషన్ తర్వాత చంద్రబాబుకు విముక్తి లభిస్తుందని గంటా శ్రీనివాసరావు ఆశాభావం వ్యక్తం చేశారు.

